మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట

## కొత్తమొల్గరలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఎన్నికల ప్రచారం..!!

**భూత్పూర్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** పాలమూరు పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి డీకే అరుణ భూత్పూర్ మండలంలోని పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కొత్తమొల్గరలో నిర్వహించిన రోడ్‌షో ప్రచారంలో డీకే అరుణ మాట్లాడు తూ గత పదేళ్లుగా ప్రధాని నరేంద్రమోడీ దేశంలో స్వచ్ఛపాలన అందిస్తున్నారని,మచ్చలేని నాయకుడిగా మోడీ భారత ప్రజల గుండెల్లో నిలిచారని పేర్కొన్నారు.హిందూవుల ఆరాధ్యదైవమైన శ్రీరాముడికి అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించి హిందూవుల మనోభావాలకు అద్దం పట్టేలా పాలన అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రెండుసార్లు ప్రధానిగా నరేంద్ర మోడీ దేశ,విదేశాలలో మంచి గుర్తింపును,పేరును తెచ్చుకున్నారని దేశానికి సురక్ష పాలన అందిం చడంలో మోడీని మించిన నాయకుడు లేడని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఇంచార్జి కొండా ప్రశాంత్‌రెడ్డి,జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండి ఫారూఖ్‌హుస్సేన్,పార్టీ రాష్ట్ర నాయకుడు రవీందర్‌రెడ్డి,సత్తూర్ సత్తయ్యగౌడ్,బీజేపీ భూత్పూర్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి,పట్టణ అధ్యక్షుడు గంగాపురం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తమొల్గరలో బీజేపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపి అభ్యర్థి డీకే అరుణ,డోకూర్ వన్‌కుమార్‌రెడ్డి,కొండా ప్రశాంత్‌రెడ్డి తదితరులు

## సిద్ధాంతాలను మరిచిన బిజెపి..

**బిఆర్ఎస్ గల్లీలో లేదు ఢిల్లీలో లేదు.. ఎంపీల గెలుపుతో అభివృద్ధి వేగవంతం**

**కాంగ్రెస్ నాయకులు ఏపీ మిథున్‌రెడ్డి**



మాట్లాడుతున్న ఏపీ మిథున్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఏప్రిల్30 ప్రభాతవార్త :** సీఎం రేవంత్‌రెడ్డి మన జిల్లా బిడ్డ అని, రెండు కాంగ్రెస్ ఎంపిల గెలుపుతో జిల్లా అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని కాంగ్రెస్ నాయకులు ఏపి మిథున్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో బిఆర్ఎస్‌పార్టీ అరాచక పాలనకు ప్రజలు తమ ఓటు ద్వారా అంతమొందించారన్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ గల్లీలో లేదు, ఢిల్లీలో లేదన్నారు. బిజెపి పార్టీ సిద్ధాంతాలను మరిచిందన్నారు.రాజకీయ స్వలాభంకోసం బిజెపినాయకుల తీరుతో ఆ పార్టీ రాష్ట్రంలో ఎదగడం లేదన్నారు.ఇతరపార్టీల వాళ్లకే బిజెపి పార్టీ ఎంపిలుగా నిలబెట్టిందన్నారు. యువకుడు, విద్యావంతుడు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి గెలుపు మనకు ఎంతో అవసరమన్నారు. ఎంపిగా గెలిస్తే ఆయన జిల్లాకు అధికంగా నిధులు తెచ్చి అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. రాజకీయాలకు భక్తితో ముడి పెట్టవద్దని అన్నారు. నేను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినా గతంలో నేను ఎమ్మెల్యేగా నిలబడినప్పుడు నాకోసం పనిచేసిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. యువకులకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మేము అండగా ఉంటామని తెలిపారు. ఎన్నికల్లో మహ బూబనగర్ నుంచి వంశీచంద్‌రెడ్డిని, నాగర్‌కర్నూల్ నుంచి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్,ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ జిల్లా 89.45 శాతం ఉత్తీర్ణత

**జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్**



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న డీఈఓ రవిందర్

**మహబూబ్‌నగర్‌బ్యూరో,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మహబూబ్‌నగర్ జిల్లా 89.45 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఈ ఫలితాల పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు.జిల్లాలో మొత్తం 84పాఠశాలలు 100శాతం ఫలితాలను సాధించగా,ఇందులో 18ప్రభుత్వ పాఠశాలలు 100 శాతం ఫలితాలను సాధించాయి.జిల్లాలో 182మంది విద్యార్థులు 10జిపిఎ సాధించారు.మోడల్ స్కూల్ విద్యార్థిని పల్లవి 10 జిపిఎ సాధించింది. కెజిబివి పాఠశాలల్లో ఐదు కెజిబివిలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి.10జిపిఎ సాధించిన వెన్నచేడ్ మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందాన్ని జిల్లావిద్యాశాఖ అధికారి అభినందించారు.కార్యక్రమంలో ప్రభుత్వపరీక్షల సహాయసంచాలకులు కమలాకర్, సిఎంఓ బాలుయాదవ్, బైకాని, ఏఎంఓ దూకుడు శ్రీనివాస్, ఎంఈఓ వెంకటయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కొండల్‌రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన పనులు పూర్తి చేయాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ సంతోష్ ఆదేశాలు**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అవసరమైన మరమ్మత్తు పనులను వేసవి సెలవులు ముగిసే లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బియం.సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలులో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టాల్సిన నిర్మాణపు పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల పనులన్నింటిని గ్రౌండింగ్ చేసి మే 3వ తేది నుండి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. చేపట్టే పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు వారాంతపు నివేదికలను తప్పనిసరిగా అందజేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే ఇప్పుడే తెలియజేయాలని సూచించారు. పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో కమిటీలతో పాటు ప్రతి మండలానికి నోడల్ అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పాఠశాలల్లో అవసరం మేరకు తరగతి గదుల తాత్కాలిక మరమ్మత్తులు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్తు లాంటి మౌలిక వసతుల కల్పన కొరకు పనుల ను చేపట్టి ఈ మాసం వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదన పు కలెక్టర్ అపూర్వ చౌహాన్, డిఆర్డిఓ నర్సింగరావు, డీఈఓ ఇందిర, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్ రవినాయక్



విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఏప్రిల్30 ప్రభాతవార్త :** 10 జిపిఎ సాధించిన వెన్నాచెడ్ మోడల్ స్కూల్ విద్యార్థిని పల్లవిని,ఉపాధ్యాయ బృందాన్ని కలెక్టర్ రవినాయక్ అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ సంచాలకులు కమలాకర్ సీఎంఓ బాలుయాదవ్, బైకానీ ఏఎంఓ దూకుడు శ్రీనివాస్, ఎంఈఓ వెంకటయ్య, ఎంఈఓ మంజులదేవి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కొండల్‌రావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సేవియా నాయక్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలి...



పార్టీ అభ్యర్థులకు, ఎన్నికల నియమావళిని వివరిస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమీకృత సముదాయాల భవనంలోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లతో జిల్లా వ్యాప్తంగా రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఈ విషయంలో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని జిల్లాలోని ఎన్నికల పరిశీలకులు రుచేష్ జైవన్షి, వ్యయ పరిశీలకులు సౌరబ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశీలకులు రుచేష్ జైవన్షి, వ్యయ పరిశీలకులు సౌరబ్, రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లతో సమన్వయం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ 12(ఎస్సీ) పార్లమెంట్ నియోజకవర్గం సాధారణ ఎన్నికలు 2024 నియమావళి ప్రకారం రాకీయ పార్టీలు, సభలు అనుమతులకు ఇతరు కార్యకాలపాల కోసం వచ్చే ధరఖాస్తులను ఎన్నికల నియమకాలు లోబడి అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుద్రోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరించాల్సి ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ఎన్నికల సమయంలో పార్టీల అభ్యర్థులు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు తమ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని ఈ విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లు అయితే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పార్టీల అభ్యర్థులకు సూచించారు.

## నాలుగు నెలలకే కరెంటు, నీళ్లకు..

# ఇబ్బందులొచ్చాయి..

- రైతుబంధు రుణమాఫీ రాలే..
- మహిళలకు రూ. 2500 రాలే
- పదేండ్లు బిజెపి చేసింది శూన్యం
- బిఆర్ఎస్ అభ్యర్థి ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలకే కరెంటు సరఫరా సరిగా లేక తాగునీటికి కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రజలు ఈ విషయాన్ని గమనిస్తున్నారని డిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలం తొగపూర్ గ్రామంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరెందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రచారంలో ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలో ఒకటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. రైతులకు డిసెంబర్ 9నే రుణమాఫీ అని చెప్పి ఎకరాకు 15 వేల రైతుబంధు ఇస్తామని పంటకు రూపాయలు 500బోనస్ ఇస్తామని ఒక్కహామీ కూడా నెరవేర్చలేదని అన్నారు. మహిళలకు రూ.



ప్రచారం నిర్వహిస్తున్న ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి

500లకే సిలిండర్ ఇలా 412 హామీలు చెప్పి ఒకటి కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసే అధికారంలోకి వచ్చిన విషయాన్ని ప్రజలు గమనించారని చెప్పారు. టిఆర్ఎస్ హయాంలో పదేళ్లలో కెసిఆర్ ఒక రైతుకు కూడా ఇబ్బంది లేకుండా, పంట పెట్టుబడి నుంచి కొనుగోలు వరకు కడుపులో పెట్టుకొని చూసుకున్నారని గుర్తు చేశారు. మళ్లీ గ్రామాల్లో తమ ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా ఎక్కడికెళ్లినా కెసిఆర్ రావాలని మళ్లీ కెసిఆర్ సీఎం కావాలని అంటున్నారని చెప్పారు. మరోవైపు బిజెపి అక్షింతలు రాముడు అంటూ దేవుడి పేరు చెప్పి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. టిఆర్ఎస్ సర్వమత సమ్మేళనంతో కూడిన పార్టీ అన్ని వర్గాలకు అన్ని మతాలకు, కులాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. మహబూబ్‌నగర్ ఎంపిగా తనను గెలిపించాలని పార్లమెంటులో పాలమూరు ప్రజల గొంతునవుతానన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర మాజీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు , రైతులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మన్నె శ్రీనివాస్‌రెడ్డికి మద్దతు తెలిపారు.

## మల్లురవిని గెలిపించి సోనియాగాంధీ

# రుణం తీర్చుకోవాలి : మంత్రి జూపల్లి

**వీపనగండ్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** త్యాగాల కుటుంబమైన సోనియాగాంధీ రాహుల్ గాంధీ కుటుంబాలకు పార్లమెంటు ఎన్నికలలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల్లో మల్లురవిని గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. మంగళవారం నాడు వీపనగండ్ల మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సోనియాగాంధీ కుటుంబానికి ప్రధానమంత్రి పదవి అవకాశము వచ్చిన దాన్ని వదులుకొని మన్మోహన్ సింగ్‌ను ప్రధానమంత్రిగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో యువకులు, విద్యార్థులు ప్రత్యేక రాష్ట్రం



కోసం ఆందోళన నిర్వహిస్తూ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు నిర్వహిస్తున్న విషయాన్ని గమనించి అప్పటి అధికారంలో ఉన్న సోనియోగాంధీ పార్లమెంటులో ప్రత్యేక బిల్లు తెలంగాణ ఇవ్వాలని ప్రవేశపెట్టి తెలంగాణ ఇచ్చినటువంటి గొప్ప నేతా అని ఈ సందర్భంగా అన్నారు. ప్రధానమంత్రి పదవి రాహుల్ గాంధీకి అవకాశం ఉన్న దాన్ని వదులుకోవడం జరిగిందని అటువంటి పెద్ద త్యాగాల కుటుంబాన్ని ఈ పార్లమెంటు ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసే బాధ్యత మనందరిపై ఉందని కార్యకర్తలను కోరారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం వస్తే మన తెలంగాణకు అభివృద్ధి పథకాలు ఏవైతే మనము నెరవేర్చడం కోసం మంచి అవకాశం ఉంటుందని రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఇండ్లు రేషన్ కార్డులు 2 లక్షల రుఫమాఫీ తదితర – మిగతా2లో..



సమావేశానికి హాజరైన కార్యకర్తలు

## నేడే మేడే..!

**శ్రామికులారా ఏకం కండి**

**అసువులు బాసిన కార్మికులకు టీఎంఎస్ఆర్‌యు నివాళి**



**మహబూబ్‌నగర్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మేడే లేదా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం, ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గానికి ఎంతో ముఖ్యమైన రోజు. ఈ రోజును మే 1న జరుపుకుంటారు. మేడే ప్రాముఖ్యత కార్మికుల హక్కులు, వారి శ్రమకు గౌరవం, అలాగే సమానవేతనం, సురక్షితమైన పని పరిస్థితులు, సముచిత పనిగంటలు వంటిఅంశాలు ప్రధానమైనవి. 19వ శతాబ్దంలో యునైటెడ్ స్టేట్స్‌లోని చికాగోలో 8 గంటల పనివిధానం కోసం జరిగిన పోరాటంతో ఈ ఉద్యమం ప్రారంభమైంది. ఈ పోరాటంలో కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొని, ఎంతో మంది కార్మికులు తమ ప్రాణత్యాగాలు చేసి 8 గంటల పని విధానాన్ని సాధించుకున్నారు. మొత్తంగా మేడే అనేది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గానికి, వారి పోరాటాలకు, సాధించిన విజయాలకు గుర్తింపుగా జరుపుకుంటారు. ఈ మేడే సందర్భంగా 8 గంటల పని విధానం, ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి అసువులు బాసిన వారికి తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజంటేటివ్స్ యూనియన్ తరపున ఘన నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు. శాస్త్రీయ కోణంలో 8 గంటల పని విధానాన్ని విశ్లేషిస్తే కూడా రోజులో ఉండే 24గంటలలో 8 గంటలు పని 8 గంటలు తమ కుటుంబంతో గడపడానికి అలాగే 8 గంటల నిద్ర ప్రతి మనిషికి అవసరం. కానీ కార్పోరేట్ సేవలో తరిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం ఎన్నోసంవత్సరాలు కార్మిక వర్గం సంఘటితంగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్మిక చట్టాల సవరణ పేరుతో 4 లేబర్ కోడ్స్‌గా కుదించి కార్మికులకు అనుకూలంగా కాకుండా కార్పోరేట్స్‌కి అనుకూలంగా మార్చి 8 గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టే విధంగా చేస్తున్న సవరణల ద్వారా దేశంలో ఉన్న కార్మిక వర్గంపై తీవ్రపని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఈ మధ్యన విడుదలైన ఎన్నికల బాండ్ల వివరాలను పరిశీలిస్తే కూడా ఈ దేశ ఫార్మా కంపెనీలు కోట్ల రూపాయలను అధికారంలో ఉన్న ప్రభుత్వానికి బాండ్లరూపంలో విరాళంగా ఇవ్వడం చూస్తే ప్రభుత్వం, ఫార్మ కంపెనీల మద్య ఉన్న విషపూరిత సంబంధాన్ని దేశ ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నారు. కావున ఇలాంటి గడ్డు పరిస్థితులలో ఈ దేశ సామాన్య ప్రజానీకం, కార్మిక వర్గం మేము చేస్తున్న ఈ పోరాటానికి మద్దతు తెలిపాలని కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేసింది బిఆర్ఎస్..

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**బిఆర్ఎస్‌ను వీడిన ధర్మాపూర్ ఎంపిటిసి రవిందర్‌రెడ్డి వారి అనుచరులు**



పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** ద్రోహం చేస్తే దొరతనం అనుకుందు కానీ, తెలంగాణ ప్రజలు చాలా తెలివైన వారని అందుకే బండకేసి కొట్టారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసి రవిందర్‌రెడ్డి, మాధవరెడ్డి, తులసిరాం నాయక్ ఆధ్వర్యంలో వెంకటాపూర్, ధర్మాపూర్, పోతన్‌పల్లి, గుట్టమీది తండాల నుంచి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా మహబూబ్‌నగర్ –మిగతా2లో..

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వం:మఖ్తల్ ఎమ్మెల్యే

**అమరిచింత ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పనిచేస్తుందని మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం అమరచింత మండల పరిధిలోని నాగల్ కడుమూర్, పామిరెడ్డి పల్లె, కొంకనివని పల్లె , సింగంపేట గ్రామాలలో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డికి మద్దతుగా పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్ తో కలిసి ఆయా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకరం చేసిన తక్షణమే మహిళలకు ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన అన్నారు. అలాగే రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ హామీ రాష్ట్ర ముఖ్మమంత్రి ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆదరించాలని ఆయన రైతులను కోరారు.

**మక్తల్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి 36000 మెజార్టీస్తే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి**

పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్. మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డికి మక్తల్ ప్రజలు 36వేల మెజార్టీస్తే మక్తల్ ఎమ్మెల్యే, వాకిటి శ్రీహరికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేఇవంత్ రెడ్డి మంత్రి పదవి

**ప్రచారంలో పాల్గొన్న,సిసిసి రాష్ట్ర అధికారి ప్రతినిధి,కేశం నాగరాజుగౌడ్**



పామిరెడ్డి పల్లె గ్రామంలో మాట్లాడుతున్న మఖ్తల్ ఎమ్మెల్యే,వాకిటి శ్రీహరి



సింగంపేట గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతున్న పీసీసీ రాష్ట్ర అదికార ప్రతినిధి,కేశం నాగరాజుగౌడ్

హామీ ఇచ్చారని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రి పదవి చేపడితే మక్తల్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు. పాలమూరు బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ డబ్బు, మద్యంతో గెలవాలని ప్రయత్నిస్తుందని గద్వాల్ బంగ్లా రాజకీయాలను మక్తల్ ప్రజల తిప్పికొడతారని ఇప్పటికైనా డీకే అరుణమ్మ కాంగ్రెస్ పార్టీ పై అబాండాలు మోపడం మానుకోవాలని ఆయన హితువు పలికారు. మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి నీ గెలిపించుకొని మహబూబ్ నగర్ పార్లమెంటులో రైతులకు సాగునీరు కోరత తీరుతుందని పాలమూరు ప్రజలు వంశీచంద్ రెడ్డిని ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. అలాగే వివిధ గ్రామాలలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు, రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యవర్శి, అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కేజీ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు, మహంకాళి విష్ణు, తిరుమలేష్, పోసిరి గారి విష్ణు, కాంగ్రెస్ పార్టీ కిసాద్‌పెల్ అధ్యక్షులు, లక్ష్మీ కాంత్ రెడ్డి, బీసీరెడ్డి, హనుమంతు నాయక్,దుబాయ్ మైను ,పురం రాజు,వెంకటయ్య,మహన్ రెడ్డి,ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

**భూత్పూర్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** టెన్త్ పరీక్షా ఫలితాల్లో భూత్పూర్ మండల,పట్టణ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, మహాత్మా జ్యోతీరావుపూలే గురుకుల విద్యార్థినులు తమ సత్తా చాటారు.భూత్పూర్ పట్టణంలోని ఏడో వార్డులో ఉన్న మహాత్మాజ్యోతీరావు పూలే గురుకుల పాఠశాలల విద్యార్థినులు ముగ్గురు 9.8జీపీఏతో భూత్పూర్ మండలంలోనే అగ్రగామిగా నిలిచారు. భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని 9జీపీఏతో టాపర్‌గా నిలిచింది.ఇక భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులో ఉన్న రాజీవ్ స్వగృహాలో ఉన్న మహాత్మాజ్యోతీరావు పూలే గురుకుల పాఠశాలలో ఆర్ ఆక్షిత, శ్రీ మహాలక్ష్మి,రేవతి ముగ్గురు బాలికలు 9.8జీపీఏతో మండలంలోనే టాపర్‌గా నిలిచారు.ఈ ఆశ్రమ పాఠశాలలో 79మంది విద్యార్థినులకు గాను 79మంది ఉత్తీర్ణులయ్యారు.మండలంలోనివివిధ ఉన్నతపాఠశాలల విద్యార్థుల విషయం పరిశీలిస్తే జెడ్పీహెచ్ఎస్ భూత్పూర్ నుంచి 92మందికి గాను 62మంది ఉత్తీర్ణులై 67శాతం ఉత్తీర్ణత సాధించారు.తాటిపర్తిలో 24మంది విద్యార్థులకు గాను 18మంది ఉత్తీర్ణులై 75శాతం,కరివెన నుంచి 38మందికిగాను 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 76శాతం,కొత్తమొల్గరలో 28మందికి గాను 19 మంది ఉత్తీర్ణులై 68శాతం,పోతులమడుగు నుంచి 24మందికి గాను 19 మంది ఉత్తీర్ణులై79శాతం,తాటికొండలో 47మందికి గాను 28మంది ఉత్తీర్ణులై 60శాతం,పాతమొల్గరలో33మందికిగాను24మందిఉత్తీర్ణులై73 శాతం, వెల్కిచర్ల నుంచి 45మందికిగాను 19మంది ఉత్తీర్ణులై 42శాతం,అన్నాసాగర్ నుంచి 24మందికి గాను 14మంది ఉత్తీర్ణులై 58శాతం,కేజీబీవీ భూత్పూర్ నుంచి 43మందికి గాను 40మంది ఉత్తీర్ణులై 93శాతం ఉత్తీర్ణత సాధించి తమప్రతిభనుచాటారని మండల విద్యాధికారి నాగయ్య తెలిపారు. ఎంజెపీ, కేజీబీవీ గురుకులాల నుంచి విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభను చాటి మండలంలోనే మంచి గుర్తింపును తెచ్చుకున్నట్లు ఎంఈఓ నాగయ్య తెలిపారు.

## పదోతరగతి పరీక్షల్లో వనపర్తి జిల్లా ఉత్తమ ఫలితాలు

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పదవ తరగతిలో వనపర్తి జిల్లా నుండి 86.93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు నేడొక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రాష్ట్ర విద్యాశాఖ ద్వారా వెలువరించిన 10 వ తరగతి ఫలితాల్లో వనపర్తి జిల్లా విద్యార్థులు 56.93 శాతం ఉత్తీర్ణత సాధించారని ఇది గత సంవత్సరం కంటే 5 శాతం ఎక్కువని తెలిపారు.జిల్లా నుండి 6888 మంది విద్యార్థులు 10 వ తరగతి పరీక్షకు హాజరు అవ్వగా 5988 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.వనపర్తి జిల్లాలోని బి.సి సంక్షేమ శాఖ వసతి గృహాల్లో చదువుకుంటూ పరీక్షలు రాసిన 297మందికి 297మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.పదవ తరగతి ఉత్తీర్ణతలో అమ్మాయిలు 3397 మంది ఉత్తీర్ణత సాధించగా 2591 మంది అబ్బాయిలు పాస్ అయ్యారు. వనపర్తి జిల్లాలోనికే.జి.బి.లో93 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

## 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**వెల్దండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** 10వ తరగతి ఫలితాలను ప్రభుత్వం విడుదల చేయడంతో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. సోషల్ వెల్ఫేర్ పాఠశాలకు చెందిన వి.చందన, ఈ.అశ్వినిలు 9.5 గ్రేడ్స్ సాధించడంతో 80 మందికి 78 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించి వి.చందన మండల టాపర్‌గా నిలిచారు. మోడల్ పాఠశాలలో 99 మందికి గాను 96 మంది ఉత్తీర్ణత సాధించడంతో ఈ.గణేష్ 9.2 గ్రేడ్స్ సాధించారు. జెడ్పీహెచ్ఎస్ రాచూర్‌కు చెందిన వి.దాక్షయాణి 9.2 గ్రేడ్, జెడ్పీహెచ్ఎస్ బొల్లంపల్లిలో 100 శాతం ఉత్తీర్ణత, జెడ్పీహెచ్ఎస్ కొట్రలో 16 మంది విద్యార్థులకు గాను 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా,పెద్దాపూర్‌లో 39 మందికి గాను37 మంది విద్యార్థులు, పోతేపల్లిలో 11 మంది విద్యార్థులకు 11 ఉత్తీర్ణత సాధించారు. వెల్దండ జెడ్పీహెచ్ఎస్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికల పాఠశాలలో 7 మంది విద్యార్థులకు గాను 6 మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో 33 విద్యార్థులకు గాను 27 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ఎంఈఓ శంకర్ నాయక్‌తో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## ప్రథమ టాపర్‌గా నిలిచిన వీపనగండ్ల ఇంగ్లీష్ మీడియం

**వీపనగండ్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ఇటీవల నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో మండలంలోని 7 ఉన్నత పాఠశాలలు,ఒక కస్తూర్బా పాఠశాల విద్యార్థినిలు 43 కలిసి మొత్తం 8 పాఠశాలలు 175 మంది విద్యార్థిని విద్యార్థులు 10వ తరగతి పరీక్ష రాయగ అందులో కస్తూర్బా పాఠశాల విద్యార్థులు ఇద్దరు కలవరాల జడ్పీహెచ్ఎస్,గోవర్ధనగిరి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నుండి ఒక్కొక్కరు పేల్ కాగా మిగతా 171 మంది పాస్ అయినట్లు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు వెలువడిన ఫలితాలో మండల టాపర్‌గా జెడ్పిహెచ్ఎస్ బాలుర వీపనగండ్ల పాఠశాల ఇంట్లీష్ మీడియం నిలిచింది.ప్రథమ స్థానంలో బత్తుల చరణ్ తేజ 9.5 జిపిఏ అలీగే జెడ్పిహచ్ఎస్ తంకుంటపాఠశాల నుండి సాయి తేజ 9.5 జిపిఏ, నిలిచారు. ద్వితీయ స్దానంలో వీపనగండ్ల జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల నుండి అక్కల అచల 9.3 జిపిఏ గా నిలిచారు.తృతీయ స్దానంలో వీపనగండ్ల జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల బత్తుల శివ,అవుల శ్రీకాంత్ 9.2జిపిఏ సాధించారు.జెడ్పిహెచ్ఎస్ వీపనగండ్ల బాలుర ఉన్నత పాఠశాలలో 6 గురు విద్యార్థులు 9 జిపిఏ సాధించడం విశేషం అలాగే తెలుగు మీడియంలో వీపనగండ్ల మండల టాపర్‌గా వీపనగండ్ల కస్తూర్బా పాఠశాల నుండి భూమిక 9.5 జిపిఏ,తులసి 9.5 జిపిఏ గా నిలిచారు.తృతీయ స్దానంలో వీపనగండ్ల బాలికల ఉన్నత పాఠశాల నుండి భవాని 8.8 జిపిఏ గా నిలిచారు.

## పదిలో 100 శాతం ఉత్తీర్ణత

**ఉప్పునుంతల,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023,24 సంవత్సరానికి గాను మార్చి 18 నుంచి 30 వరకు జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ రామారావు, గెజిటెడ్ హెచ్ఎంల జిల్లా అధ్యక్షుడు, ఉప్పునుంతల కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డిలు తెలిపారు. ఉప్పునుంతల పరీక్ష కేంద్రంలో 166 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 166 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 56 మంది విద్యార్థులకు 56 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంసాన్‌పల్లికి చెందిన 18 మందికి 18, కెజిబివి పాఠశాల చెందిన 48 మంది విద్యార్థులకు గాను 48 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్టూరుకు చెందిన 23 మంది విద్యార్థులకు 23 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనిమిళ్లకు చెందిన 21 మంది విద్యార్థులకు గాను 21 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వారు వివరించారు.

**మండల టాపర్‌గా ఎండి సమీరా:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతల ఎండి సమీరా 9.8 సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అదేవిధంగా 3 పాఠశాలల్లో చదువుతున్న అరవిందు,పూజ9.7 మార్కులుసాధించి మండల టాపర్ ద్వితీయ స్థానంలో నిలిచారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ఉప్పునుంతల పరీక్షకేంద్రంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల మండల విద్యాధికారి రామారావు,ఉప్పునుంతల,వెల్టూరు కాంప్లెక్స్ హెచ్ఎంలు, జటప్రోలుశ్రీనివాస్‌రెడ్డి,రవిశేఖర్, నోడల్‌అధికారి చంద్ర శేఖర్‌లు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. మండల టాపర్‌గా ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఎండి సమీరా నిలవడంతో ఆ పాఠశాల హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు

**లింగాల,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** మంగళవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పరీక్షలో 78 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 78 మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి తెలిపారు. లింగాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 109 మంది విద్యార్థులు హాజరు కాగా 99 మంది విద్యార్థులు పాసయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబట్‌పల్లి 40 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 38 మంది ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థులు 39 మంది విద్యార్థులు హాజరు కాగా 37 మంది పాసయ్యారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 12 మంది పరీక్షలకు హాజరు కాగా 12 మంది ఉత్తీర్ణత సాధించగా, కస్తూర్బా గాంధి విద్యాలయానికి చెందిన బాలిక కావ్య 9.5 గ్రేడ్ సాధించి మండల టాపర్‌గా నిలిచింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబట్‌పల్లికి చెందిన విద్యార్థిని సి. అశ్విని 9.3 గ్రేడ్ సాధించింది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి అశోక్ 9.3 గ్రేడ్ సాధించారు. ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థిని శైలజకు 9.0 గ్రేడ్ సాధించినట్లు ఆయా పాఠశాలల హెచ్ఎంలు శేఖర్, తాహెర్‌పాషా, శారద, మసమ్మ తెలిపారు.

# శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో గడపాలి

### ◆మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్


పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులను సన్మానిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పదవి విరమణ పొందిన ఉద్యోగులు శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో పనిచేసి మంగళవారం పదవి విరమణ పొందుతున్న నలుగురు ఉద్యోగులను ఎస్పీ సన్మానించారు. ఎస్సై, రెహమాన్, 1983 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికై 41 సంవత్సరాల సర్వీస్, వి.వేణు, ఎఎస్సై 1984 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికై 40 సంవత్సరాల సర్వీస్, నాగేష్‌నాథ్, ఎఎస్సై 1989 బ్యాచ్‌గా కానిస్టేబుల్‌గా ఎంపికై 35 సంవత్సరాల సర్వీస్, నారాయణరెడ్డి, హెచ్‌సి 1991 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా ఎంపికై 33 సంవత్సరాల సర్వీస్ పోలీస్ శాఖలో అమూల్యమైన సేవలందించి పదవి విరమణ పొందిన సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్నిరకాల ఆర్థిక ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎల్లప్పుడూ అండగా ఉంటామనిభరోసా కల్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డిసిఆర్‌బి డిఎస్పీరమణారెడ్డి, ఏఓ రుక్మిణిభాయ్, ఎస్‌పి. సిసి రామ్‌రెడ్డి, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం : జిల్లా అధ్యక్షులు


ప్రచారంలో పాల్గొన్న నాయకులు

**కొత్తకోట ఏప్రిల్30 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాలు,పట్టణ అభివృద్ధి సాధ్యం అవుతుందని వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ అన్నారు.మంగళవారం దేవరకద్ర నియోజకవర్గ శాసన సభ్యులు మదుసూదన్ రెడ్డి ఆదేశానుసారం కొత్తకోట క్వాలిటి 6 వ వార్డులో కొత్తకోట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.మేస్త్రి శీనన్న, జెసిబి రాములు ఆధ్వర్యంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజెంద్రప్రసాద్ ,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, రాష్ట్ర ఎస్పీసెట్ పాద్యక్షులు పల్లెపాగు ప్రశాంత్,కొతనతకోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగారపు బీచుపల్లి యాదవ్, ముఖ్య అతిథులుగా హాజరై ప్రచారం నిర్వహించారు. పాలమూరు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అబ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి మద్దతుగ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎన్‌జె బోయేజ్,పి కృష్ణ రెడ్డి,వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,రామకృష్ణపురం చంద్రశేఖర్ రెడ్డి,ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,సలీం ఖాన్,మాజీ డైరెక్టర్ పి. నరేందర్ సాగర్,కొత్తకోట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు జెఎం మిషెక్,మాజీ కో ఆప్షన్ లతీఫ్ బాయ్, వనపర్తి కృష్ణారెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ పి.రవీందర్ రెడ్డి ఎంపిటిసి సంజీవుడు,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సి.యాదయ్య సాగర్, పి.మోహన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, పి.శ్రీనివాస్ రెడ్డి,సంద వెంకటేశ్,కదిరి సాయిలుయాదవ్,ముజీద్, తయాబ్, ఆర్‌లక్ష్మయ్య బాబాయ్,డబ్బు లక్ష్మయ్య,కొమ్ము క్రాంతి కుమార్,వళుగుమన్ శ్యామ్,కరాటే శ్రీను ,జెకె రాజు,మాజీ వార్డ్ మెంబర్ పెంటన్న యాదవ్,బాదాం వెంకటేష్, విశ్వనాదం,జె కర్ణకుమార్,ఎన్ ప్రసన్న,నవీన్ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ కుమార్,కార్తీక్ గౌడ్ ,జెఎం బాలకృష్ణ విక్రమ్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో స్వర్ణనంది పురస్కారాన్ని అందుకున్న కొత్త చిన్నజంగిరెడ్డి



**ఉప్పునుంతల, ఏప్రిల్30 ప్రభాతవార్త:** విశిష్టమైన సామాజిక సేవ, సమాజానికి అంకిత భావం, సహకారానికి తగిన గుర్తింపుగా రాష్ట్రస్థాయిలో నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల గ్రామానికి చెందిన కొత్త యశోద ఫంక్షన్ హాల్ ప్రొప్రైటర్ కొత్త చిన్నజంగిరెడ్డి సోమవారం రాత్రి హైదరాబాద్‌లో కింగ్ కోఠిలో ఆదర్శ కళానిలయంలో స్వర్ణనంది పురస్కారం 2024, అంతర్జాతీయ నృత్య దినోత్సవం భారతీయ శాస్త్రీయ నాట్య నీరాజనం 2034 వారు నిర్వహించిన కార్యక్రమంలో ఆదర్శ కళానిలయం హైదరాబాద్ వారిచే ఆదర్శ స్వర్ణనంది జాతీయ పురస్కారం ఆదర్శ కళానిలయం వ్యవస్థాపకులు చీరాల ప్రకాష్, దైవజ్ఞశర్మ చేతుల మీదుగా అందుకున్నారు. తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరిగిన వేడుకల్లో ఆయన కృషిని ఉత్తేజసరుస్తూ ఘనంగా సన్మానించి స్వర్ణనంది పురస్కారం2024 అందజేశారు. అనంతరం ఆదర్శ కళానిలయం వారు కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం మండల ప్రజలకు కాదు జిల్లాకే వన్నె తెచ్చిన సామాజికవేత్తని పలువురు కొనియాడారు. సామాజిక కార్యక్రమంలో భాగస్వాములై రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం పట్ల మండల ప్రజలు, ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇంకా మరెన్నో పథకాలు అందుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అత్యధికంగా సేవా కార్యక్రమంలో పాలు పంచుకుంటూ గ్రామంలో దేవాలయంలో కళ్యాణమండపం, ప్రతి సంవత్సరం జరుపుకునే శ్రీరామనవమి పర్వదినానికి అన్నదాన కార్యక్రమం, వినాయకచవితి పండగ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు,శీతాకాలంలో ప్రజలందరికి అందేలా ఇంటింటికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో జరిగిన (బొడ్రాయి, శ్రీరామనవమి)కి తన వంతుగా సహాయం చేస్తూ గ్రామంలోనే గొప్ప దాతగా నిలిచారు. ఇటీవల అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో నిర్వహించిన మెగా కంటి శస్త్ర చికిత్స శిబిరానికి ఉప్పునుంతల మండలం నుంచి సొంత ఖర్చుతో రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి కంటి బాధితులను శిబిరానికి తరలించే వారిలో కీలక పాత్ర పోషించారు. పేదవారు ఎవరైనప్పటికి ఆయన దృష్టికి వెళ్తే సహకారం అందిస్తూ మానవత్వాన్ని చాటుకునే మనస్తత్వం, ఆయనకు తోచిన విధంగా ప్రజకు ఆర్థిక సహకారాన్ని అందిస్తూ అందరి మన్ననలు పొందారు. ఏదేమైనప్పటికి రాష్ట్రస్థాయిలో ఉప్పునుంతల వాసికి ఆదర్శ స్వర్ణనంది జాతీయ పురస్కారం అందుకోవడం గర్వించదగ్గ విషయం అని చెప్పవచ్చు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీ రెట్లు పెంచాలి


కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ సంఘం నాయకులు ఆంజనేయులు

**వీపనగండ్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తిజిల్లా కమిటీ పిలుపులో భాగంగా వీపనగండ్ల మండలము వ్లభాపురం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద తూముకుంటలో జరుగుతున్న పనుల ప్రదేశానికి పర్యటక బృందం మంగళవారం నాడు సంర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆజనేయులు కూలీల సమస్యలు తెలుసుకుని వారి, సమస్యల మీద మాట్లాడడం జరిగింది.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చి 18 సంవత్సరాలు పూర్తి అవుతున్న కూడా కేంద్రంలో ప్రభుత్వాలు మారినా,పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచడం లేదు.నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధిలో పనిచేస్తున్న కూలీలకు కేవలం 28 రూపాయలు మాత్రమే పెంచి కూలీ రేటు పెంచినామని గొప్పలు చెప్పుకుంటూ ఉంది. కూలీలు ఉపయోగించే నిత్యవసర వస్తువుల ధరలు మాత్రం ఈ పది సంవత్సరాలలో మూడంతల రేట్లు పెంచడం జరిగింది ప్రభుత్వం పెంచిన నిత్యవసర వస్తువుల రేట్ల ప్రకారంగా కూలీలకు కూడా పెంచితే,652 రూపాయల కూలీ అవుతుంది కానీ కేంద్ర బిజెపి ప్రభుత్వం కేవలం 272 నుంచి 300 కు మాత్రమే పెంచి,పెంచిన కూలీ రేటు కూడా కొలతలతో ముడి పెట్టడం మూలంగా కూలీలకు రోజు 200 రూపాయల లోపే వస్తా ఉంది .వర్షాలు లేక నెలలు గట్టి పడటం మూలంగా భూమి తెగడం లేదు.కాబట్టి కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని,పనిముట్లకు రోజు వారిగా 20 రూపాయల చొప్పున ఇవ్వాలి,45 డిగ్రీల ఎండ వేడిమిలో పనిచేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ లను పునరుద్దరించాలని,పనిలో ప్రమాదంవ జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించి గాయపడ్డ వారికి 50 వేల రూపాలయలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రయాదం వల్ల చనిపోతే ఐదు లక్షలు రూపాయలు క్స్ గ్రేషియా చెల్లించాలని సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.

# ప్రజలు బయట తిరుగా వద్దు

### ఇండ్లలో సురక్షితంగా ఉండండి : జిల్లా వైద్యాధికారిని డా.శశికళ



**గద్వాల ప్రతినిధి ఏప్రిల్30 ప్రభాతవార్త:** జిల్లాలో రోజురోజుకు అత్యధిక ఉష్ణాగ్రతలు నమోదవుతున్న దృష్ట్యా జిల్లా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా సురక్షితంగా ఉండే విధంగా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై వైద్య ఆరోగ్యశాఖ పలు ఆరోగ్య సూచనలు, సలహాలను అందజేస్తున్నట్లు జిల్లా వైద్య శాఖ అధికారిని డా.శశికళ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉష్ణోగ్రతలు రోజు రోజుకు ఎక్కువగా నమోదవుతున్నందు వల్ల జిల్లా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ప్రతి వ్యక్తి ప్రతిరోజు దాహం కాకున్నా ఎక్కువగా నీరు తాగాలని తెలిపారు. ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్ పొడర్‌ని ఒక లీటర్ నీటిలో కలిపి అవసరమైనంత వరకు తాగాలని, అదే విధంగా దాహం అయినచో కొబ్బరి నీళ్లు , నిమ్మరసం, మజ్జిగ లేదా లస్సి, ఫ్రూట్ జ్యూస్ తాగాలని తెలిపారు. బయటికి ప్రయాణం చేసినచో తప్పనిసరిగా వాటర్ బాటిల్‌ని వెంట తీసుకెళ్లాలని,కాలానుగుణంగా అందుబాటులో ఉండే పండ్లు,కూరగాయలు తినాలన్నారు. ముఖ్యంగా వాటర్ మిలన్, మస్క్ మిలన్, ఆరెంజ్ , ద్రాక్ష, పైనాపిల్ , దోసకాయ మొదలగునవి ఎక్కువ మోతాదులో వినియోగించాలన్నారు. అవసరమైన పనులు ఉంటేనే బయటికి వెళ్లాలి. అదే విధంగా సాధ్యమైనంత వరకు ఉదయం కానీ సాయంత్రం కానీ బయటికి వెళ్లాలని, ఉదయం 11 గంటల తర్వాత మధ్యాహ్నం 4 గంటల వరకు బయటకు వెళ్లరాదని తెలిపారు. బయటికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టోపీ పెట్టుకుని లేదా టవల్‌తో తలపాగా ధరించి వెళ్లాలి. లేదా గొడుగు వెంట తీసుకెళ్లాలన్నారు. బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా చెప్పులు లేదా బూట్లు ధరించి వెళ్లాలనితెలిపారు. ఏ వ్యక్తికైనా వడదెబ్బ లక్షణాలు ఉన్నచో సాధ్యమైనంత తొందరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వెళ్లి చికిత్స చేసుకోవాలని సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందు ప్రజలు ఇంటి వద్దనే సురక్షితంగా ఉండాలని ఆమె కోరారు.

## కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**భూత్పూర్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ పలు వార్డులలో మంగళవారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలోనాయకులు,కార్యకర్తలు పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిరహించారు. పట్టణంలోని 3,4,10వార్డులలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోరింగ్ నర్సింహులు , గోవర్ధన్‌గౌడ్,లిక్కి విజయ్‌గౌడ్,లాలూ నాయక్,మేకల వేణు పాల్గొన్నారు.

# బిజేపితోనే మెరుగైన పాలన.. ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

### •ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్

**అలంపూర్ ఏప్రిల్ 30 ప్రభాతార్త :** పదేళ్ల పాలనలో దేశానికన బిజేపి ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందని బిజెపితోనే దేశం అభివృద్ధి చెందుతుందని కేంద్రంలో మరోసారి బిజెపి ప్రభుత్వం రావాలంటే ఈ లోక్ సభ ఎన్నికల్లో బిజెపి కే ఓటు వేయాలని నాగర్ కర్నూల్‌పార్లమంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మానవపాడు, అలంపూర్, వడ్డేపల్లి, రాజోలి మండలాల్లో స్దానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్‌షో, బైక్ ర్యాలీల్లో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సాయంతో నాగర్ కర్నూల్ పార్లమెంట్ లోని అన్ని నియోజకవర్గాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కాబట్టి ప్రజలు కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి నరేంద్రమోదీ నాయకత్వానికి అలాగే తనని ఆశీర్వదించాలని కోరారు. హామీలు అమల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మోదీ గ్యారెంటీ అంటే అభివృద్ధికి గ్యారెంటేనని అన్నారు. ఆయా గ్రామాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్ శర్మ, జిల్లా అధ్యక్షులు రామచంద్రా రెడ్డి, జలగరి అశోక్, మధుసూదన్ గౌడ్, ఆయా మండలాల అధ్యక్షులు మురళీ కృష్ణ,నరసింహ, సంజీవ్‌రెడ్డి, నాయకులు రాఘవయ్య, లక్ష్మీ నారాయణ నాయుడు, వెంకటపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్

## పదో తరగతి ఫలితాలలో విద్యార్థుల హవా

**బాలానగర్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సంఖ్య 354, ఇందులో పరీక్షకు ఒక విద్యార్థి గైర్హాజరు అయ్యారు. 353 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యారు. అందులో 287 మంది విద్యార్థులు పాసవగా, 66 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. జడ్పీహెచ్ఎస్ పెద్దరేవల్లి పాఠశాల విద్యార్థిని ఎం.షణ్ముఖ ప్రియ తండ్రి బాలీశ్వరయ్య మండలంలోనే అత్యధికంగా 9.7/10 జిపిఎ సాధించింది.

## ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం

**మక్తల్,ఏప్రిల్30 ప్రభాతవార్త :** హర్‌ఘావ్, ఏక్ గంటే కార్యక్రమంలో భాగంగా మక్తల్ నియోజకవర్గం అమరచింత మండలంలోని పామ్రెడ్డిపల్లి, సింగంపేట, మస్తీపూర్, నందిమళ్ల, చంద్రఘడ్ గ్రామాలలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దిశగా అడుగులు ఏ విధంగా వేయాలనే అంశాలపై ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మక్తల్ నియోజకర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మండల ఎన్నికల ఇంఛార్జి కేశం నాగరాజుగౌడ్, మండల స్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామ పెద్దలను గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కార మార్గాలను తప్పకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన వ్యవసాయాధికారి

**బిజినేపల్లి,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** వడ్డెమాన్ వరి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ అధికారి నీతి మంగళవారం పరిశీలించారు. రైతులు తన ధాన్యాన్ని అమ్ముకునేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదించి టోకెన్స్ తీసుకోవాలని సూచించారు. ఏ గ్రేడ్ వడ్లు రూ.2203 కు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున రైతులు తగు చర్యలు తీసుకుని బయటకు వెళ్లాలని సూచించారు. ఏఓ నీతి వడ్ల కొనుగోలు ఏంద్రం దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మధు సెంటర్ ఇంఛార్జి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేయండి.. చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించండి

**మక్తల్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పాలమూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి తరఫున ప్రచారంలో భాగంగా ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నాయకత్వంలో భారీ మెజార్టీ సాధించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, ఫిషరీస్ మాజీ ఛైర్మన్ కోళ్ల వెంకటేష్, ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షుడు గణేష్, పారేవుల విష్ణువర్ధన్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చందాపూర్ రాములు, గుర్లపల్లి రామ్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని బలపరుస్తాం.. డికె అరుణమ్మను గెలిపిస్తాం

**మక్తల్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ అర్బన్‌శాఖ ఆధ్వర్యంలో మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 158, 160 బూతులలో బిజెపిని బలపరిచిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె అరుణమ్మకు మద్దతుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ కర్నిస్వామి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బలరాంరెడ్డి, మల్లికార్జున, నాగప్ప, అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ కొండయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేంద్ర, బిజెవైఎంనాయకులు రాజు,కృష్ణమూర్తి, రాజుగౌడ్, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భరత్ ప్రసాద్‌ను గెలిపించాలి

**రేవల్లి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** రేవల్లి మండలం పరిధిలోని గొరిదేవి పల్లి గ్రామంలో ఇంటి ఇంటికి కి కరపత్రాలు పంచుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భరత్ ప్రసాద్ ను గెలిపించాలని కోరడం జరిగింది. మోడి మూడవ సారి ప్రధానమంత్రి ని చేసుకోవాలి అని అభ్యర్థించాడం జరిగింది. ఇందులో భాగంగా మండలం అధ్యక్షుడు అజయ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకుడు వెంకటేష్,బూతు అధ్యక్షులురమేష్, నరేష్, శ్రీశైలం, మహేష్, ఇతర బిజెపి ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీకే అరుణమ్మను ఆదరించడండి

**అమరచింత ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పాలమూరు బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మను గెలిపించాలని తొమ్మిదొవ వార్డులో బిజెపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ డీకే అరుణమ్మ ను ఆదరించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా బిజెపి యువ నాయకులు దుబాయ్ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.ప్రధానమంత్రి నరేంద్రమోడి ముడవసారి ప్రధానమంత్రి పదవి చేపట్టడం కోసం పాలమూరు నుండి అభ్యర్థి,డీకే అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించి ప్రధానమంత్రి నరేంద్రమోడీకి బహుమతిగా ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రజలు కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీల హామీలకు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు,మెరువ రాజు,బిజెపి పట్టణ అధ్యక్షులు,క్యామ భాస్కర్,విష్ణు,మంగ అనిల్,హాహిళలు పాల్గొన్నారు.

## మద్దిగట్ల,వెల్కిచర్లలో కాంగ్రెస్ తరపున ప్రచారం

**భూత్పూర్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలంలోని మద్దిగట్ల గ్రామంలో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి తరపున కాంగ్రెస్ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర బ్లాక్ బి ముదిరాజ్ కమిటీ సభ్యులు బగ్గి కృష్ణయ్య(కొమిరెడ్డిపల్లి),రాచాల సునీత,వేములు చైతన్య, వై సత్యం,సంద కిరణ్‌కుమార్(పాలెం),జైదు శ్రీనివాసులు, అంజనేయులు,రామాంజనేయులు(భూత్పూర్) ప్రచారంలో పాల్గొన్నారు.

## పాలమూరులో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్

- వంశీచంద్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలి
- జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు వామన్‌గౌడ్

**కొత్తకోట ఏప్రిల్30 ప్రభాతవార్త:** పాలమూరులో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తుందని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు వామన్ గౌడ్ ఆరోపించారు. మంగళవారం కొత్తకోటలో విలేకరులతో మాట్లాడుతూ వంశీచంద్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని డిమాండు చేశారు. కొత్తకోట మండలం నాటెల్లి పెద్ద తండాలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జిఎమ్మార్‌ల ముఖచిత్రాలతో ఉన్న గడియారాలు ప్రతి ఊరిలో పంచుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ అడ్డదారులు తొక్కుతోందని విమర్శించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఇలాంటి చర్యలు తీసుకోవడం సిగ్గుచేటన్నారు. కేసీఆర్ పర్యటన తరువాత పాలమూరు బిఆర్ఎస్‌లో జోరు పెరిగిందని గెలుపు దిశగా పరుగులు పెడుతుందని దీంతో దిక్కుతోచని కాంగ్రెస్ ప్రజలను ప్రలోభాలకు గురిచేసే ప్రక్రియకు తెరలేపిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ గ్రామానికి తిరుగుతూ ప్రజలకు కానుకలు అందజేస్తుందని కోట్ల డబ్బును వెదజల్లి ప్రజలను తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఈ విషయంపై కొత్తకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. అదే విధంగా తక్షణమే కేంద్ర ఎన్నికల కమిషన్, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఈ విషయాన్ని సుమోటోగా తీసుకుని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని రద్దు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

## కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

● ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

**చిన్నచింతకుంట,ఏప్రిల్30 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని దీని నమ్మి పార్టీలోకి వలసలు వస్తున్నాయని స్థానిక ఎమ్మెల్యే జి. మధసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం దమగ్నపూర్‌లోని తన స్వగృహంలో నెల్లికొండికి చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతి కార్యకర్తలు శక్తివంచన లేకుండా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ శామ్‌సన్, గోవా నర్సింలుతో పాటు 40 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో విండో ఛైర్మన్ సురెందర్‌రెడ్డి, తాజా, మాజీ సర్పంచ్ వెంకటేష్, నాయకులు కృష్ణకుమార్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో
## కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

● బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**లింగాల,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు అమలు చేయలేని హామీలు ఇచ్చి గద్దె ఎక్కిందని, మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని, ప్రజలు ఈసారి తిప్పికొట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని అన్నారు. బిజెపి పార్టీకి తెలంగాణలో స్థానం లేదని, మోదీ పాలన ప్రజలు అసహ్యించుకుంటున్నారని దీంతో బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు.కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ ఆనంద్‌రెడ్డి,కెటి తిరుపతయ్య,జగపతిరావు, కోనేటి తిరుపతయ్య, నాగేశ్వర్, కాశీనాథం, జయంత్‌రెడ్డి, శ్రీను, హన్మంతునాయక్ పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో చిల్లర పాలిటిక్స్

● పార్లమెంట్ ఎన్నికల వేళ కాంగ్రెస్ అవమానకర పోస్టులు పెట్టారంటూ డికె అరుణ ఫైర్

● హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు దిగుతోందని పార్లమెంట్ పరిధిలో సోషల్ మీడియా వేదికగా అరుణమ్మను అవమాన పరిచేలా నీచ సంస్కృతికి తెర తీస్తోందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబనగర్ ఎంపి అభ్యర్థి డికె అరుణ మండిపడ్డారు. తాజాగా ఇన్స్టా వేదికగా చందు అనేఒక యూజర్ పొలిటికల్. కాం అనే పేజీపై కాంగ్రెస్ బులిటిన్ అంటూ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని డికె అరుణ ఆరోపించారు. నాకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని కాంగ్రెస్ నేత వంశీచంద్‌రెడ్డి తన అనుచరుడు చందు అనే యూజర్‌కు లక్షల డబ్బులు ఇచ్చి ఇన్స్టాగ్రామ్ వేదికగా కాంగ్రెస్‌ను హైప్‌చేస్తూ నన్ను కించపరిచేలా పోస్టులు చేయిస్తున్నారని, వంశీచంద్‌రెడ్డి ఆయన అనుచరుడు చందుపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.అదేవిధంగా వంశీ, అతని అనుచరుడు చంద్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

## పదిలో 92 శాతం ఉత్తీర్ణత

**చిన్నచింతకుంట,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** మండలంలో పదవ తరగతి పరీక్షల్లో 92.87 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలానికి చెందిన మహాత్మా జ్యోతిరావుపూలె గురుకుల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. గురుకులంలో ముగ్గురు విద్యార్థులు 10/10 సాధించి ప్రతిభ కనబరిచారు. అలాగే గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిన సోఫియా 10/10 సాధించారు. మండలంలో చిన్నచింతకుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో 91.50 శాతం, ఉంద్యాల 73.68 శాతం, బండర్‌పల్లి 92 శాతం, లాల్‌కోట 93 శాతం, వడ్డెమాన్ 91శాతం, కెజిబివి 100 శాతం,గౌతమ్ మోడల్ స్కూల్100శాతం, విక్టరీ కాన్సెప్ట్ స్కూల్ 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. జ్యోతిరావుపూలె గురుకుల పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు బి. మల్లేష్, పి.చందుయాదవ్, బి.భువనేశ్‌లు 10/10 సాధించారు. గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని సోఫియా 10/10, స్పందన 9.8 జిపిఎ సాధించారు. అదేవిధంగా ఉస్త్ర తాహేర్, జి. అచల, కీర్తన విద్యార్థినిలు 9.5జిపిఎ సాధించారు. గౌతమ్ మోడల్ స్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్‌రాధికలు 10/10 సాధించిన సోఫియాను శాలువాతో సత్కరించారు. పదిలో సత్తా చాటిన విద్యార్థులను మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## 10 ఫలితాలలో 94 శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులు

**తెల్కపల్లి,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పదవ తరగతి 2024 పబ్లిక్ పరీక్ష ఫలితాలలో మండలంలోని మొత్త 724 మంది విద్యార్థులు హాజరు కాగా 682 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు మండల విద్యాధికారి ఎస్. చంద్రుడునాయక్ మంగళవారం తెలిపారు. మండలంలో మొత్తం 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన లాల్‌కుమార్, ఉదయ్‌కిరణ్ అనే ఇద్దరు విద్యార్థులు 10 జిపిఎ పాయింట్లు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా తెల్కపల్లి శాంతినికేతన్ ఉన్నత పాఠశాలకు చెందిన జి. వర్షిణి అనే విద్యార్థిని 10 జిపిఎ పాయింట్లు సాధించినట్లు తెలిపారు. టిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు పి. స్పందన, గీత 9.8, తెల్కపల్లి సిద్ధార్థ పాఠశాలకు చెందిన కె. దీప్తి 9.8, ఎంజెపి బిసి బాలుర పాఠశాలకు చెందిన నాగరాజు, భానునాయక్ అనే విద్యార్థులు 9.8 జిపిఎ పాయింట్లు సాధించారు. కెకె రెడ్డి పాఠశాలకు చెందిన జి. యశ్వంత్, దివ్య అనే విద్యార్థులు 9.7 జిపిఎ పాయింట్లు సాధించినట్లు ఎంఈఓ తెలిపారు.అత్యధిక జిపిఎ పాయింట్లు సాధించిన, ఉత్తమ ఫలితాలు పొందిన విద్యార్థులనుమండల విద్యాధికారి ఎస్. చంద్రుడు నాయక్, పాఠశాల నిర్వాహకులు,ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## దత్తాత్రేయ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రావుల

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** వనపర్తి నియోజకవర్గం సోలిపూర్ గ్రామములో గత పదిరోజులుగా జరుగుతున్న దత్తాత్రేయ స్వామి బ్రహ్మోత్సవాలలో చివరిరోజు సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు,కమిటీ సభ్యులు,గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.అనంతరం బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి కృషి చేసిన కమిటీ సభ్యులను,ఆలయ ప్రధాన అర్చకులు,ఆలయ నిర్మాణ దాత జోషి గోపాలశర్మ ని రావుల చంద్రశేఖరరెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మశ్రీ బాలీశ్వర్ రెడ్డి,అనిల్ కుమార్ రెడ్డి,పురెందర్ రెడ్డి నందిమల్ల,బాలస్వామి,అమరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## తెల్కపల్లిలో ప్రారంభమైన ఇంటింటి ప్రచారం

**తెల్కపల్లి,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి డా. ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్కపల్లి బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బి. సత్యం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను నాగర్‌కర్నూల్‌లో ఎంపిగా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆర్. కృష్ణయ్య, సురేష్, మాజీ వార్డు సభ్యులు సాయిరాం, భారీగారి లక్ష్మణ్, రాకేష్, ఆర్. శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

● నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ● బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన ధరూర్ నాయకులు



**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయమని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి అన్నారు. ఇండియా కూటమి 350 పార్లమెంట్ సీట్లు గెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పార్టీ అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ధనిక వరాగల పార్టీలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గద్వాల పట్టణంలోని ఏడవ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ధరూల్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యన్న, శ్రీనివాసులు, లాజర్, టైలర్ చిన్న,తిమ్మప్ప,గోవర్ధన్,గోవింద్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు డి. ఆర. శ్రీధర్ ఆధ్వర్యంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుతయ్య, నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఎం.పి అభ్యర్థి మల్లు రవి సంమక్షంలో బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. హస్తం పార్టీ తోనే మార్పు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ప్రతి ఏడాది 1 లక్ష రూపాయలు సహాయం తదితర సంక్షేమ పథకాలతో అభివృద్ధి జరుగుతుందని పార్టీ మారినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్సమర్ ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, సీనియర్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి,ఓబీసి సెల్ చైర్మన్ ఎంపి నల్లా రెడ్డి సత్యనారాయణ, లత్తిపురం వెంకట్రామి రెడ్డి, కృష్ణమూర్తి, ధరూల్ కుర్వ శ్రీనివాసులు, ఎంటికల హన్మంతు, అల్వాల రాజశేఖర్‌రెడ్డి, పెదొడ్డి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

● అడిషనల్ డిఆర్‌డిఓ లక్ష్మినారాయణ



వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ లక్ష్మినారాయణ

**తెల్కపల్లి,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల వద్ద తాము పండించిన వరి ధాన్యాన్ని విక్రయించాలని నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ లక్ష్మినారాయణ కోరారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రంలో నీటి వసతి, మాయచ్చర్, మీటరు, వేయింగ్ మిషన్, తార్పాలిన్, సబ్ కమిటీస్, పుస్తకాలు అన్ని సరిచూసుకుని కొనుగోలు సెంటర్‌కు వచ్చిన వారిని మాత్రమే వరి కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వడ్లు మొదటి గ్రేడు క్వింటాలుకు రూ. 2203, సాధారణ గ్రేడ్ రూ. 2183 ఒక క్వింటాలుకు ధర ఉంటుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు భూమి పట్టాపాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్ పుస్తకం, ఏఈఓ ధృవీకరణ పత్రం వంటివి తీసుకుని రావాలని సూచించారు. వీటిద్వారా ట్యాబ్‌లో నమోదు చేయబడుతుంది. నేరుగా రైతు బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుందని అందరు రైతులు సకాలంలో అమ్మటానికి ఐకెపి కేంద్రాలు పెద్దూరు, గట్టునెల్లికుదురు, గట్టు రాయిపాగుల, గౌతంపెల్లి, తెల్కపల్లి టు, కారువంగ, నడిగడ్డ ఏడు సెంటర్లు ఐవిపి ద్వారా నిర్వహిస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్, ఫైనాన్స్ ఎపిఎం నిరంజన్, గ్రామ సంఘం కార్యదర్శి స్వాతి, వివోఏ భార్గవి రైతులు పాల్గొన్నారు.

## 5న ఎర్రవల్లి చౌరస్తాలో సిఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ

సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్



సీఎం బహిరంగ సభ స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**ఇటిక్యాల,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 5వ తేదీ ఆదివారం మండల కేంద్రంలోని ఎర్రవల్లి చౌరస్తా జాతీయ రహదారి పక్కన లింగమన్న ఖాళీ స్థలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచార బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు యువనేత రాహుల్ గాంధి హాజరు కానున్నట్లు అలంపూర్, గద్వాల, వనపర్తి మూడు నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ సభలో పాల్గొంటున్నట్లు ముఖ్యమంత్రి సభకు మూడు నియోజకవర్గాలనుండి పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు బూత్ అధ్యక్షులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యేసంపత్‌కుమార్ వివరించారు.మంగళవారం ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ స్థానిక మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఎర్రవల్లి చౌరస్తా సమీపంలోని ఎంపిటిసి నీలిలక్ష్మి శ్రీనివాసులు నివాసంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు నమ్మకం ఏర్పడిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. ఎంపి ఎన్నికల్లో నడిగడ్డ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపి అభ్యర్థి మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించుకుని నడిగడ్డను మరింత అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచార బహిరంగ సభకు మూడు నియోజకవర్గాల నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే మూడు నియోజకవర్గాలకు సంబంధించి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు అలంపూర్ నియోజకవర్గానికి సంబంధించి కొండేరు స్టేజీ సమీపంలో గద్వాల నియోజకవర్గానికి సంబంధించి గద్వాల రోడ్డువైపు, వనపర్తి నియోజకవర్గానికి సంబంధించి బీచుపల్లి విజయ్ ఆయ్ మిల్లు ఎదురుగా పార్కింగ్ స్థలాలను కూడా నిర్ణయించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో ఛైర్మన్ మాణిక్యరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, జోగుల రవి, నీలి శ్రీనివాసులు, వెంకటేష్ యాదవ్, మధునాయుడు,మె డికల్ మద్దిలేటి యాదవ్, నరసింహులు యాదవ్, పోతురాజు సోమనాద్రి రాజ్‌కుమార్, బజారన్న, పెద్ద లక్ష్మన్న, వెంకటేష్ యాదవ్, బలరాముడు పాల్గొన్నారు.

## రియల్ భూం చెరువులు మాయం

● ప్రభాతవార్తకు స్పందించిన అధికారులు

● చెరువులో కట్టడాలు తొలగింపు



ప్రహరీ గోడను కూలగొడుతున్న దృశ్యం

**రాజాపూర్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** రియల్ భూం చెరువుల మాయంపై మంగళవారం ప్రభాతవార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం తెలి సిందే. పెట్రేగిపోతున్న రియల్ వ్యాపారులు చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగంపై వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. బూరుగు చెరువులో కట్టడాలను తొలగించారు.

**ఇరిగేషన్ అధికారి వివరణ:** ఈ విషయంపై ఇరిగేషన్ అధికారి స్పందిస్తూ బూరుగు చెరువులో కడుతున్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని నిలిపివేస్తూ ప్రహరీ గోడను తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు. భూమి యజమానికి ఈ విషయం తెలియజేస్తూ మరొకసారి చెరువులోని బఫర్‌జోన్ పరిధిలో ఎలాంటి కట్టడాలు ప్రారంభించిన కేసు నమోదు చేస్తామని ఈ సందర్భంగా భూమి యజమానిని హెచ్చరించామని ఆయన తెలిపారు.



విద్యాసాగర్, తహసీల్దార్

**తహసీల్దార్ వివరణ:** రియల్ భూం చెరువుల మాయం కథనానికి స్పందించిన రాజాపూర్ తహసీల్దార్ విద్యాసాగర్ మాట్లాడుతూ చెరువులో ప్రహరీ గోడ నిర్మించడం మా దృష్టికి వచ్చిందని దీనిపై వెంటనే ఆర్ఐకి ఇరిగేషన్ అధికారులకు విషయం తెలియజేస్తూ ప్రహరీగోడ కట్టడం నిలిపివేయడం జరిగిందని ప్రహరీ గోడను తొలగించడం జరిగిందన్నారు. ఎవరైనా చెరువులు, కుంటలలో అనుమతి లేకుండాఅక్రమకట్టడాలకు పాల్పడినచట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెరువులు కుంటల శిఖం భూములకు కాపాడుతామని ఆయన తెలిపారు.

## జోరుగా కొనసాగుతున్న ఇంటింటి ప్రచారం

**వెల్దండ, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అజిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని ప్రజలందరు ఆశీర్వదించి లక్ష మెజార్టీతో గెలిపించాలని వినూత్న రీతిలో ప్రచారం చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కొనసాగుతున్న ప్రజా పాలనను దీవించినట్లే దేశ ప్రధానిగా రాహుల్‌గాంధీని గెలిపించే విధంగా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలని కోరారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్; కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదూరాం, మల్లేష్, లక్ష్మయ్య, అంజి, మల్లయ్య, జంగారెడ్డి, చిట్టెయ్య, శేఖర్ తదితరులు ఉన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## తూతూ మంత్రంగా తనిఖీలు

కొందరికి ఒకలా.. మరికొందరికి మరలా..

అధికారుల ముందస్తు సమాచారంతో షాపులు బంద్?



గాంధీ చైక్‌లో పాలషాప్‌లో తనిఖీలు చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారి నీలిమ

**వనపర్తి ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** అంతర్గత సమాచరంతోనే జిల్లా కేంద్రంలో షాపులు బంద్ చేసుకోవడం,ఆకస్మిక తనిఖీల్లో భాగంగా దులిపేసుకుందంటూ పలువురు వ్యాపారులు,ప్రజలు ఆరోపిస్తున్నారు. మంగళవారం ఫుడ్ సేఫ్టీ అధికారి నీలిమ ముందస్తు సమాచారం ఇస్తూ కొందరి షాపులు మూసుకున్న తర్వాత తెలిసి తెలియకుండా నడిపిస్తున్న షాపులను తనిఖీ చేయడం సరైనది కాదని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ లో పాల షాపు, చికెన్ షాపు,రాఘవేంద్ర టిఫిన్, సురేష్, కూల్డింగ్స్,మయూరి రెస్టారెంట్ వంట షాపులను తనిఖీలు చేపట్టి ఫుడ్ సేఫ్టీ నిబంధన తప్పక పాటించాలని లేనియెడల శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని యజమానులను హెచ్చరించింది. లైసెన్సులతోపాటు ఫుడ్ సేఫ్టీ సర్టిఫికేట్,అనుమతి పత్రం తప్పక షాపుల్లో పెట్టాలని సూచించారు. ఆమెతో పాటు ఫుడ్ సేఫ్టీ సిబ్బంది పలువురు తనిఖీల్లో పాల్గొన్నారు.

## వంశీచంద్‌రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**మాగనూరు,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపుకోసం ఇంటింటి ప్రచారంలో భాగంగా దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చే పథకాల గురించి వివరిస్తూ ఇంటింటికి ప్రతి ఓటరును కలుస్తూ ప్రచారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జి. రవికుమార్‌యాదవ్, చక్రపాణిరెడ్డి, ముష్టి లక్ష్మయ్య, ఉదయ్‌కుమార్,ఉజ్జల్లి కృష్ణయ్య,నరసింహారెడ్డి, వాకిటి శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, బివిఎన్ నరేష్, రాము, బి. వేణుగోపాల్, లక్ష్మణగౌడ్,గోవర్ధన్‌గౌడ్, వి.వాబయ్య,ఎస్. మారెప్ప, ఎస్. వాబయ్య, పెద్దింటి రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్, మౌలాలి ఇంటి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినికి సన్మానం



**మాగనూరు,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కృష్ణ మండల టాపర్‌గా నిలిచిన పేదింటి ఆణిముత్యం కడెచుర్ రేణుకను విద్యాధికారి వెంకటయ్య శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ పేదింటి అమ్మాయికి గ్రామ పెద్ద గజ్జి ఆంజనేయులు రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్యకు రూ. 50 వేలు ఆర్థిక సాయం కూడా అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.కార్యక్రమంలోఉపాధ్యాయులు పి.నరేందర్, ఎంఆర్ అజయ్, విష్ణువర్ధన్, ప్రవీణ్‌కుమార్, సిద్దిరామిరెడ్డి, తిమ్మప్ప, విద్యార్థిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్రంలో మరోసారి మోడీ ప్రభుత్వాన్ని బలపరుచుకుందాం!

● అబద్దాల హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది

● బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్





ఎన్నికల ప్రచారం నిర్వహించిన బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్

**ఇటిక్యాల ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికల లో భాగంగా మే 13న జరగబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో దేశంలో అన్ని గ్రామపంచాయితీలు మండల కేంద్రాలలో పెద్ద ఎత్తున నిధులు ఇవ్వడం వలన గ్రామాలలో ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులు చేపట్టారని గ్రామాలలో చేసిన ప్రతి పనిలో కేంద్ర ప్రభుత్వం నిధులు 90 శాతం ఉన్నాయని నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానం బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ప్రజలకు వివరించారు. మంగళవారం అలంపూర్ నియోజకవర్గంలోని ఎన్నికల ప్రచారం విజయ సంకల్ప యాత్రలో భాగంగా మొదట బీచుపల్లిఆంజనేయస్వామిఆలయంలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన పోతుగంటి భరత్ ప్రసాద్ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎర్రవల్లి చౌరస్తాకు చేరుకోగా కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించి చౌరస్తా సెంటర్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం అక్కడి నుండి పాత ఎర్రవల్లి గ్రామం వరకు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అంతేకాక ఇటిక్యాల మండల కేంద్రంలోని శివనంపల్లి రోడ్డు నుండి మండల కేంద్రంలోని బస్టాండు వరకు యువత మోటార్ సైకిల్ ర్యాలీ పెద్ద సంఖ్యలో మహిళలు త్వరలో వచ్చి వారికి ఘనస్వాగతం పలికి అక్కడి నుండి ర్యాలీగా వెళ్లి బస్టాండుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఓపెన్ టాప్ జీప్ పై బిజెపి పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానం నుండి పోటీచేసిన బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించారని ఇచ్చిన ఆరుగ్యారెంటీ పథకాలు ఏ ఒక్కటి అమలు కాలేదని మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు 2500 రూపాయలు పథకం వచ్చిందా అని అక్కడ ఉన్న మహిళలను అడిగారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో కరోనా సమయంలో టీకాను ఉచితంగా ఇచ్చి ప్రాణాలను కాపాడారని అలాగే పేదలకు రాష్ట్ర ప్రభుత్వాలు కట్టిస్తున్న ఇళ్లలో కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్నాయని అయుష్మాన్ భారత్ పథకం కింద పేద ప్రజలకు ఉచితంగా కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు అందిస్తున్నారని రైతుబంధు సక్రమంగా రాకున్నా పీఎం సమ్మాన్ నిధి కింద ఏడాదికి 6 వేల రూపాయలు రైతులకు భారత రాణి నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తుందని ప్రజలకు వివరించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ప్రజలను కోరారు. ఎర్రవల్లి ఇటిక్యాలలో చేపట్టిన బిజెపి విజయసంకల్పయాత్రకు పెద్ద సంఖ్యలో మహిళలు యువకులు తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి,అసెంబ్లీ ఇంచార్జి అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఎర్రవల్లి , ఇటిక్యాల మండలాల బిజెపి పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా, జగదీశ్ రెడ్డి, ఎర్రవల్లి మండల ఇంచార్జి సీనియర్‌నాయకులు రాజగోపాల్, కేకే రెడ్డి, జలగరి అశోక్, రామాంజనేయులు, పరుశురాముడు, గజేంద్ర, గోవిందు, మహేశ్, రాకేశ్, సంపత్ శివరాంరెడ్డి, అశోక్, నరేశ్, జనార్దన్ రెడ్డి, మహేశ్, వెంకటేశ్, ఆయా గ్రామాల పోలింగు బూత్ అధ్యక్షులు మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలలో డాక్టర్ మల్లురవి గెలుపు ఖాయం

● గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ సరిత

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ అబ్యర్థి పోటీ చేస్తున్నా డాక్టర్ మల్లు రవి గెలుపు ఖాయమని, అధిక మెజారిటీ కోసం ప్రతి నాయకుడు,కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిదులు అందరూ ఇష్టంతో కష్టపడి పని చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య అన్నారు. పిలిస్తే పలికే మల్లు రవిగా పేరు తెచ్చుకున్న నాయకున్ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. పార్లమెంటు ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం గద్వాల పట్టణంలోని జమ్మిచేడు సివిస్జి ఫంక్షన్ హాల్లో జరిగింది.ఈ సమావేశంలో అభ్యర్థి మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఐదు హామీలను నెరవేర్చడం జరిగింది అన్నారు. భవిష్యత్తులో మరెన్నో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొని ప్రతి కుటుంబానికి మేలు చేయడం జరుగుతుంది అన్నారు.2 లక్షల రైతు రుణ మాఫీ ఆగష్టులో చేయడం జరుగుతుందన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటుఎన్నికలలో భాగంగా గద్వాల నియోజకవర్గంలోని మండల,గ్రామ, మున్సిపాలిటీ ముఖ్య నాయకుల సమావేశం కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మల్లు రవి, ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్,బండారి భాస్కర్,గట్టు తిమ్మప్ప,బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి,ఓబిసి సెల్ చైర్మన్ ఎంపినల్లా రెడ్డి,పట్టణ అద్యక్షులు ఇశాక్, జమాల్,కరాటే సత్యం,గంజిపేట్ శంకర్,మధుసూదన్ బాబు,గట్టు కృష్ణమూర్తి,అమరవాయి కృష్ణారెడ్డి,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,సత్యనారాయణ,రామకృష్ణ,రాజశేఖర్‌రెడ్డి నాగేందర్ యాదవ్,భాస్కర్ యాదవ్,డిటిడిసి నర్సింహులు, ఎల్లప్ప,తదితరులు ఉన్నారు.

## గద్వాల కాంగ్రెస్ సమావేశంలో మళ్ళీ గొడవ పడ్డ కాంగ్రెస్ ముఖ్య నాయకులు

నాయకుల మధ్య జరుగుతున్న గొడవకు కారకులు ఎవరు?

గద్వాలలో జోరుగా చర్చలు

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి మంగళవారం జిల్లా కేంద్రంలోని జమ్మిచేడులో ఉన్న సివిస్జి ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి, ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, జడ్పి చైర్మన్ సరిత, మునిసిపల్ చైర్మన్ కేశవ్, ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ భాస్కర్లు హాజరయ్యారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత పది రోజుల ముందే గద్వాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ సరిత క్యాంపు కార్యాలయానికి ఎంపీఎన్నికలకు సంబంధించి డోర్ వాల్ పోస్టర్స్, స్టిక్కర్స్ వచ్చాయని, అయితే అందులో బండ్లచంద్రశేఖర్‌రెడ్డి ఫోటో ఉన్నందున ఇప్పటివరకు గద్వాల నియోజకవర్గంలోని గడప గడప ప్రచార కార్యక్రమానికి తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకుఇవ్వకపోవడంలో ఉన్నఅంతర్యం ఏమిటని,దీనికి సమాధానం చెప్పాలని నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవిని ప్రశ్నించారు. దీంతో సరిత వర్గానికి చెందినకార్యకర్తలకు,బండ్ల చంద్రశేఖర్ రెడ్డికి కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా అగ్రనాయకులు మౌనం దాల్చడం ఎంత వరకు సమంజసమని పలువురు నాయకులు, కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ధరూర్, మల్దకల్ మండలాల పరిధిలోగల కాంగ్రెస్‌ముఖ్య నాయకుల మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నాయి. గత వారం క్రితం మల్దకల్ మండల కేంద్రంలో ఇదే విధంగా ఇదే నాయకుల మధ్య గొడవలుజరిగాయి.అప్పుడు కూడా అగ్రనాయకులు ఉన్నారు. ఏమి చేయాలేకపోయారని కార్యకర్తలు అంటున్నారు.





గొడవ పడుతున్న కాంగ్రెస్ నాయకులు